ఆత్మహత్య

1

ప్రసాదరావు: గుడ్ మార్నింగ్ సార్.

మాధవయ్య: గుడ్ మార్నింగ్. రండి.

ప్రసా: మాధవయ్యగారున్నారండి?

మాధ: మీ కేం కావాలి?

ప్రసా: మాధవయ్యగారితో మాట్లాడాలి.

గొంతు: ఏమిటో చెప్పండి.

ప్రసా: మీ పేరు...

గొంతు: మాధవయ్యను నేనే! ఏం కావాలి మీకు?

ప్రసా: క్షమించండి. ఇంకా మీరెవరో అనుకున్నాను. నా పేరు ప్రసాదరావండి.

మాధ: కూచోండి. ఇంకా నిలబడే ఉన్నారు.

ప్రసా. ఫరవాలేదులెండి. మాది ఈ ఊరే నండి.

మాధ: ఆఁహా...

ప్రసా: ఎన్నో కథలు, నాటకాలు వ్రాశానండి.

మాధ: అలాగా?

ప్రసా: దాదాపు పదిసంవత్సరాలనుండీ ఈ రంగంలో కృషిచేస్తున్నాను.

మాధ: అట్లాగాండి...

ప్రసా: ఒకటి రెండు పుస్తకాలుకూడా ప్రకటించాను.

మాధ: అయితే నన్నేం చెయ్యమంటా రండీ?

ప్రసా: మొన్న మొన్నటివరకు ఏవో చిల్లరమల్లర ఉద్యోగాలు చేస్తూవచ్చాను.

మాధ: నానుడు పెట్టకుండా త్వరగా తేల్చండి. అవతల నాకు చాలా పనులున్నాయి.

ప్రసా: మరేమీలేదు. ప్రస్తుతం నేను ఎంతో ఇబ్బందిపడుతున్నాను.

మాధ: (విసుగ్గా) ఈమాట చెప్పటానికి ఇంత నసుగుడు పెడతా వేమిటయ్యా?... ఇందు ఈ పావలా కాసు పట్టుకెళ్లు

ప్రసా: అబ్బే! అదికాదండీ నేనంటున్నదీ...

మాధ: పదులూ పాతికలూ ఇవ్వటానికి ఇక్కడ కుప్పబోసుకు కూర్చోలేదు. ఇదుగో ఈ అర్ధరూపాయి పుచ్చుకెళ్లు...

ప్రసా: మీరిలా మాట్లాడతారనుకోలేదు సుమా!

మాధ: రాగానే వందరూపాయలనోట్లు విసిరేస్తాననుకొన్నావా? ఏవఁయ్యా?

ప్రసా: ఏదైనా చిన్న ఉద్యోగం దొరుకు తుందేమోనని ఆశ పెట్టుకొచ్చాను.

మాధ: ఏమీ ఖాళీలు లేవు. వెళ్లండి.

ప్రసా: మీరు తలచుకొంటే నాకో ఉద్యోగం ఇప్పించలేకపోరు దయచేసి...

మాధ. (చిరాగ్గా) నాయనా ఇది మిల్లు. ఇక్కడ లెక్కలు రాసేవారికిగానీ, కవిత్వం రాసేవాళ్ళకు ఉద్యోగాల్లేవు. ఇక దయచెయ్యండి.

రావూరి భరద్వాజ

ప్రసా: నేనూ లెఖ్ఖలు రాస్తానండీ ..

మాధ. రాసినా ఖాళీల్లేవు. ఇక వెళ్లండి.

ప్రసా: సరే సెలవు

మాధ: ఆహా మంచిది. వెళ్ళిరండి.

2

ఉమాపతి: ఎవరది?

ప్రసా: నమస్కారమండీ! నా పేరు ప్రసాదరావు.

ఉమా: నమస్కారం రండి. కూచోండి.

ప్రసా: నన్నింకా గుర్తించలేదను కొంటాను. కె. ప్రసాదరావునండీ నేను.

ఉమా: అరే మీరా కె. ప్రసాదరావుగారంటే... ఇవ్వాళ చాలా సుదినం... ఉండండి కాఫీ తెప్పిస్తాను. (బిగ్గరగా) నూరీ! రెండు కాఫీపట్టుకురా. ఏమిటిలా వచ్చారు?

ప్రసా: (ఏమి అనడానికీ తోచక) ఆఁ వచ్చాను ఉమాపతి గారూ!...

ఉమా: మీ ఆర్టికిల్స్ మా పత్రికలో పబ్లిష్ చెయ్యడమేగానీ, మిమ్మల్నెప్పుడూ చూడలేదు.. అయితే మీరు యిప్పుడూ...

ప్రసా: అవునండీ ఇక్కడే ఉంటున్నాను

ఉమా: ఉండికూడా మా పత్రిక్కి మీరేమీ పంపటంలేదు

ప్రసా: ఏపత్రిక్కీ పంపటంలేదు. దాదాపు రెండుమూడు నెలలనుండీ నేనేమీ రాయటంకూడా లేదు

ఉమా. అలా మానేయకండి పాఠకులు మీ రచనలంటే వెర్రెత్తిపోతారు. ఈ రెండుమూడు నెలలనుండీ మీ కథలు వేయటంలేదని బోలెడన్ని ఉత్తరాలు మా ఆఫీసు కొచ్చాయి. ఆఁ ముందా కాఫీ తీసుకోండి. మీకు సిగరెట్లు—

ప్రసా: థాంక్స్ అఖ్ఖర్లేదు. నేను కాల్చను

ఉమా: మీరు వ్రాసిన అన్నింటిలోకీ ఆ 'దేవలత' అన్న నాటకం అద్భుతంగా ఉన్నదని చాలామంది నాతో అన్నారు. అలాంటి ఉత్తమ రచనలను, సీరియల్ గా వేస్తున్నందుకు మా పత్రికను అభినందిస్తూ చాలా ఉత్తరాలు వస్తున్నాయి

ప్రసా అలాంటివి ఇప్పుడు రాయటం నావల్ల కాదు.

ఉమా: అట్లా అనకండి మీరు ప్రయత్నిస్తే అంతకన్నా ఉత్తమంగా రాయగలరు. మీవంటి సాహితీ తపస్వికి సాధ్యం గాని వేమున్నాయి?

ప్రసా: (నవ్వి) ప్రయత్నిస్తే రాయగల నేమో గానీ ప్రస్తుతం – ప్రయత్నం కూడా చేయలేను.

ఉమా: అలా అంటున్నారేమిటండీ?

ప్రసా. ఏమీ లేదు.

ఉమా: మీరేదో చెప్పటానికి సంకోచిస్తున్నారనుకుంటాను. అవునాండి?

ప్రసా. (విధిలేక అంటున్నట్లు) నా రచనలను చాలా ప్రకటించారనుకుంటాను ఉమాపతిగారూ?

ఉమా: ఆఁ చాలా పబ్లిష్ చేశాను.

ప్రసా: మీ రెవరికీ ప్రతిఫలం ఇవ్వటం లేదా?

ఉమా. లేదు రచయితలకు తృణమో కణమో ముట్టచెబుదామని నాకూ ఉంది. కానీ అందుకు ఎంతమాత్రం వీలుచిక్కటం లేదు. నిజం చెప్పాలంటే ఈ పత్రికవల్ల నేను బావుకొంటున్నదేమీలేదు. లేదు సరి గదా – ఒక్కొక్క సంచికకు నష్టాన్ని కూడా భరించవలసి వస్తోంది.

ప్రసా: నష్టాన్ని భరిస్తూ ఈ పత్రిక నడపడంకంటే మానేస్తే బాగుండిపోతుం దనుకొంటాను

ఉమా. మీరుకూడా ఇలా అంటారను కోలేదు ప్రసాదరావుగారూ ? అయినా సాహిత్యసేవను లాభనష్టాలతో గుణించటం సాధ్యమౌతుందా?

ప్రసా: ప్రపంచమంతా అణాపైసలకు

యాదాలాపాలు

రాచకొండ శ్రీహరి

వెన్నెల
కొండలు మంచుముసుగుతో
చెరువులో చూచుకుంటున్నాయి.
ఎవరో నవ్వినట్టు
నీళ్లు గలగలలాడితే
నువ్వేననుకున్నాను పిచ్చిదాన్ని.

గుర్రపుమెళ్లో గజ్జెల్లాగా
కిచకిచలాడుతూ
పిచ్చుకలు పోతుంటే
నువ్వే నాకోసం
రథంలో వొస్తున్నావనుకున్నాను పిచ్చిదాన్ని.

రాత్రి
భోరనివర్షం
నిద్రలో
ఏవో చల్లని వ్రేళ్లు
చేయితాకితే
కళ్లు తెరిచాను
నీటిచుక్కలు
పైనుంచి పడుతుంటే
నువ్వేననుకున్నాను పిచ్చిదాన్ని.

నిద్రలాగా
లోకాన్ని చీకటిక్రమ్మింది
కలలాగా
ఈకాలం గడిచిపోతున్నది
దూరాన
తెల్లని తెరచాపవస్తుంటే
నువ్వేననుకున్నాను పిచ్చిదాన్ని.

వాన వెలిసింది
ముగ్గులు పెట్టినట్టు
నేలమీద నీళ్లునిలిచాయి
కప్పలు పాడుతున్నాయి
చంద్రుడు
మబ్బుచాటున తొంగిచూస్తే
నువ్వేననుకున్నాను పిచ్చిదాన్ని.

చింతతోపు
చిమ్మచీకటి
గబ్బిలాలన్నాయి నీవెవరవని
నేనన్నాను నీదానవని
అవిఅన్నాయికదా తానెవరని
నేనన్నానుకదా నేరునెగనని
గబ్బిలాలు కీచుకీచుమని నవ్వాయి
నేను నవ్వాను పిచ్చిదాన్ని.

కట్టుబడిఉన్నప్పుడు సాహిత్యం ఒక్కటీ కాని కఠినంగా ఉండి లాభంలేదనుకుంటాను.

ఉమా: మీరేదో చిత్రంగా మాట్లాడుతున్నారు.

ప్రసా: ఎంతో కొంత ప్రతిఫలం మీరిస్తారనే ఆశతో వచ్చాను. సరే వెళ్తాను. సెలవిప్పించండి.

ఉమా: ప్రసాదరావుగారూ! మాట. ఇప్పుడే వెడుదురుగాని, చిన్నమాట. నే నొస్తున్నా ఆగండి.

ప్రసా: (దూరంగా) వీలుంటే మళ్లా కలుసుకొంటాను.

3

ప్రసా: (తలుపు చప్పుడు చేస్తాడు).

శారద: (లోపలనుండి) ఎవరది? వారింకా ఇంటికి రాలేదు ప్రన్నయ్యగారూ! రాగానే చెబుతాలెండి.

ప్రసా: నేను శారదా! తలుపు తియ్యి.

శార: (తలుపు తీసి) చప్పున లోపలకు రండి.

ప్రసా: ఎందుకు?

శార: తరువాత చెబుతాను. ముందు మీరు లోపలకు పదండి...దోవలో మీకు ప్రన్నయ్యగారు కనుపించలేదూ?

ప్రసా. లేదు.

శార: ఆయన ఇప్పటిదాకా ఇక్కడే ఉండి ఇప్పుడే వెళ్ళాడు.

ప్రసా: అలాగా?

శార: ఇప్పటికి రెండునెలల అద్దెబకాయి పడ్డాం. ఈనెలతో కలుపుకొని మూడునెల్లకివ్వాలి.

ప్రసా: అలాగే ఇద్దాం.

శార: ఇద్దామంటే కాదు. మీ రలా వెళ్ళంగానే వచ్చి కూచున్నాడు. డబ్బివ్వందే కదలనన్నాడు.

ప్రసా: మరి కదిలాడేం?

శార: 'రాగానే పంపిస్తానండీ' అని చెప్పి పంపేశాను.

ప్రసా: నమ్మాడా ఆమాటకి?

శార: పాలకునికి ఉదయమే వచ్చి పెద్ద యాగీ చేసింది. దాన్ని సర్ది పంపేటప్పటికి వాతాలు దిగొచ్చారు.

ప్రసా: అపాయం! అపాయం!!...

★ ఆత్మహత్య ★

శార: (హడలిపోయి) ఏమిటపాయ వుంటారు?

ప్రసా: బ్రతికున్న వాళ్ళే బ్రతకలేక నానా బాధలు పడుతున్నారు. ఇక చనిపోయిన మీ తాతలుగూడా దిగొస్తే మరీ చిక్కులొస్తాయి. ఆపనిమట్టుకు చెయ్యకు.

శార: ఈ హాస్యాలకేంగానీ, మీరు వెళ్ళిన సంగతేమయింది?

ప్రసా: సోమన్న మాచవరం వెళ్ళొచ్చాడు.

శార: పెద్దవాళ్ళం మనం ఊరుకొంటాం. పిల్లలెలా ఊరుకొంటారండీ?

ప్రసా: మీనాన్న వట్టి అసమర్థుడని, మీకు కడుపునిండా తిండిగూడా పెట్టలేని అప్రయోజకుడనీ వాళ్ళకు నచ్చచెప్పు శారదా ... అంతకంటే నేనేమీ చెయ్యలేను.

శార: (ఖిన్నురాలయి) మీరే అలా అంటే ఎట్లాగండీ?

ప్రసా: పిచ్చిదానా! చాలామంది పడుతున్న బాధలే నువ్వూ పడుతున్నావు. అటువంటి మాట అనవలసినవాణ్ణి నేను, నాలాంటివాళ్లూను.

శార: వాళ్ళవరకు కాచి పోద్దామన్నా ఇంట్లో చిల్లిగవ్వ గింజలు లేవు.

ప్రసా: ఆగు. ఏదో చప్పుడవుతోంది.

(తలుపు చప్పుడు)

శార: మన తలుపేలెండి. మీరలా లోపలికెళ్ళండి. ఎవరో నేను కనుక్కొస్తాను (తలుపుతీసి) వారింకొరాలేదు పున్నయ్యగారూ.

అవతలమనిషి: ఎక్కడికెళ్లారు ఎప్పుడొస్తారు? రోజుకు పదిసార్లు తిరగలేక మా దుంప తెగిపోతోంది. అద్దెకు తీసుకొనేప్పుడుండే తొందర, అద్దె ఇచ్చేటప్పుడుగూడా ఉండాలి.

శార: ఇవ్వక మీ సొమ్ము ఎగవేశామటయ్యా?...

అ. మ. ని: పైగా కోపగించుకొంటారెందుకండీ? రెండు నెలలయింది. అద్దెయివ్వలేదు. నాకున్న నాలుగిళ్ళవాళ్లూయిలాగే తిప్పితే అయినట్టే?

శార: తిరిగినంతకాలం తిరిగావు. సాయంత్రం కనిపించు. నీ బాకీ అణాపైసలతో ఇచ్చేస్తారు.

అ. మ. ని: సాయంత్రం మళ్ళీకొదంటే బాగుండదండోయ్. ఇప్పుడే చెపుతున్నా..

శార: తప్పకుండా ఇస్తారు. నువ్వు సాయంత్రం రా...

(తలుపు వేసిన చప్పుడు)

ప్రసా: శారదా!

శార: వస్తున్నాను.

ప్రసా: సాయంత్రం అతడొస్తే చెబుతావ్?

శార: ఇప్పుడు వదిలించుకోవాలి. అంతకంటే మార్గంలేదు.

ప్రసా: ఇలా ఎంతకాలం జీవించగలం శారదా?...

శార: అన్నట్టు మీరేదో పుస్తకం రాస్తున్నారు గదా?

ప్రసా: అవును. 'ఆత్మహత్య' అని ఒక నాటకం ప్రారంభించాను. అదింకా పూర్తి కాలేదు.

శార: ఎప్పటికవుతుంగంటారు? దాన్ని ఎవరికన్నా అమ్మితే...

ప్రసా: అందులో కథానాయకుడు ఆత్మహత్య చేసుకొంటాడు. అంతటితో పూర్తవుతుంది.

శార: పోనీ త్వరగా కానిచ్చేయ గూడదూ?

ప్రసా: నేనూ అదే ఆలోచిస్తున్నాను. ప్రస్తుతం కథానాయకుడు జీవితంతో కుస్తీ పడుతున్నాడు. జీవితంలో తగిలే తన్నులు భరించలేక అలమటించి పోతున్నాడు. ఇదే ఆఖరు సీను - చివరకు బాధలు భరించలేక విషం త్రాగి చచ్చిపోతాడు. అంతటితో నాటకం అయిపోతుంది.

శార: (హాస్యంగా) ఆ కథానాయకుడికి పెళ్ళాం పిల్లలు లేరుటండీ? వాళ్ళేం చేశారు?

ప్రసా: వాళ్ల కర్మానికి వాళ్ళనొదిలి... హాలో మిస్టర్ రాజారావ్! ఎంతసేపయింది నువ్వొచ్చి?

రాజా: నీ కథానాయకుడు ఆత్మహత్య చేసుకోబొయ్యేముందే వచ్చాను.

శార: ఇంకా నయం అడ్డుకోలేదు అన్నయ్యా...

రాజా: లేదమ్మా తల్లీ!...ఆ పనిగూడా చేశాను. లేకపోతే ఆ కుటుంబమంతా ఏంగావాలి?

శార: నేనూ అదే అడుగుతున్నా నన్నగారూ!...

రాజా: అయినా అదేం నాటకమోయ్! జీవితంమీద అంత భయపడతాడా నీ నాయకుడు? కష్టాలొచ్చాయని ఆత్మహత్య చేసుకోవటం అవివేకం.

ప్రసా: వాటిని ఛేదించాలని అతిగాఢ తీవ్రంగా ప్రయత్నిస్తాడు. అన్నీ విఫలమయ్యాయి. గత్యంతరంలేక విషం తాగేస్తాడు.

రాజా: దాన్ని ఎలా సుఖాంతం చెయ్యాలో నేను చెబుతానుపట్టు...ఏం చెల్లెమ్మా అలా నిలుచున్నావ్? ముందీ పాతికరూపాయలు పట్టుకెళ్ళి అవసరాలేమిటో చూడు....

శార: ఒద్దులే అన్నగారూ!...

రాజా: ఇది నాకు అవమానమేగా!



ప్రసా: ఇప్పటికే నీదగ్గర చాలా తీసుకొన్నాను.

రాజా: అయినా ఇస్తున్నది నీకొక్కగు కారదకు. తీసికెళ్ళమ్మా... ఈపూట ఈ రాజీగాడు ఇక్కడే భోంచేస్తాడు...

ప్రసా: నీమేలు మరిచిపోలేను రాజా!.. మెనీ మెనీ థాంక్స్!...

రాజా: ఆగరా నాన్నా ఆగు. అన్ని థాంక్సూ ఇప్పుడే ఖర్చుపెట్టకు చూడు. నీ కథానాయకుడు జీవించటం చేతకాక విషం తాగడంతో నాటకం ట్రాజెడీ అవుతుంది కదూ?

ప్రసా: అవును.

రాజా: దాన్ని కామెడీగా నేను మార్చేస్తాను. నువ్వలా చూస్తూవుండు.

4

(జనం రణగొణ ధ్వనులు. 'ఇదుగో కూచో.' 'అయ్యా నిశ్శబ్దంగా ఉండండి.' 'అబ్బబ్బబ్బా కాలునలగదొక్కావయ్యా' 'వెనకనుంచున్నవారందరూ ముందుకు రావాలి' వగైరా కేకలు)

పున్నయ్య: సోదరులారా! దయచేసి అందరూ నిశ్శబ్దంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. దయచేసి అందరూ... ఈరోజున ఇక్కడ మనం ఈవిధంగా సమావేశం కావలసివస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. మన దురదృష్టవశాత్తూ ఆమాటకొస్తే ఆంధ్రజాతి దురదృష్టంవల్ల శ్రీ ప్రసాదరావు గారు చనిపోయారు. వారి స్మారకార్థం జరుపబడుతున్న ఈ సభకు ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ మాధవయ్యగారిని అధ్యక్షులుగా ఉండమని మీ అందరితరఫున నేను కోరుతున్నాను. (చప్పట్లు)

మాధ: మహాజనులారా! శ్రీ పున్నయ్యగారు నన్నీ సభకు అధ్యక్షులుగా ఉండమని కోరారు. నాకాయోగ్యత లేదనే నేను నమ్ముతున్నాను. ఎందుకంటే శ్రీ ప్రసాదరావుగారితో నాకంతగా పరిచయం లేదు. వారి రచనలుగూడా నేనాట్టే చదవలేదు. ఒకేసారి వారు నాదగ్గరకొచ్చారు. వచ్చి మాట్లాడిన ఆ పదినిముషాలు నాజీవితంలో అమూల్యమైనవిగా నేను భావిస్తున్నాను. అప్పట్లో వారేదో పెద్దగ్రంథం వ్రాస్తున్నామనీ, అచ్చువేసేవిషయంలో నాసహాయం కావాలనీ అన్నారు. ఉడతాభక్తిగా నేనో వేయిరూపాయలిస్తానన్నాను. వారు జీవించి ఉన్నట్లయితే, ఆ గ్రంథం విధిగా అచ్చయి ఉండేది. అవిధంగా జరుగకపోవటం మన దురదృష్టం. శ్రీ వారికుటుంబానికి ఒక నిధి నేర్పాటుచెయ్యాలని నా సంకల్పం. నావంతు వేయిరూపాయలిస్తున్నాను. ఇతరులు గూడా యథాశక్తిని చందాలివ్వాలని ప్రార్థిస్తూ నేనింతటితో విరమిస్తున్నాను. తరువాత శ్రీ ఉమాపతిగారు ఉపన్యసిస్తారు.

ఉమా: మహాశయులారా! అన్యథా!! ఈ దుఃఖసమయంలో నేనెక్కువ మాట్లాడలేను. శ్రీ కె. ప్రసాదరావుగారి రచనలు మా పత్రికలో మీరు చదివే ఉంటారు. వారికీ నాకూ ప్రగాఢమైన మైత్రి ఉండేది. అనేకరచనలు వారు మా ఆఫీసులో కూచునే రాశారు. భాషలోను, భావంలోను వారి రచ

చర్మపు బాధల కష్టిటికి

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశినియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి.

"సోదర సోదరీ మణులారా!"

కర్నూలు, ఏప్రిల్ 25.

అలవాటు చెడ్డది.

అది శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహంగారి 'సాక్షి' యుగం. సుప్రసిద్ధుడు స్వర్గీయ జంఘాల శాస్త్రి ఉద్రేకానికి గురి అయినప్పుడు అల్లా 'నాయనలారా' అంటూ ప్రారంభించి మహోపన్యాసాలు చేసే రోజులు అవి. వాటిని తలంచుకుంటే భార్య (అదృష్టవశాత్తు జంఘాలశాస్త్రి ఉద్వాహం ఆడలేదు) ఎదురుపడినా సరే, ఆ మహావక్త ఆమెను 'నాయనలారా' అని పలుకరించి ఉండేవాడా అనే అనుమానం కలుగుతుంది.

ఇక నేటి గాథ.

ఇటీవల ఎన్నికలు జరిగినవి. అభ్యర్థులు, రాజకీయవాదులు ఎన్నికల ప్రచారం సాగినంత కాలం ఎప్పుడు పడితే అప్పుడు, అవసరం ఉన్నా లేకపోయినా, ఉపన్యాసాలు ఇవ్వడానికి అలవాటు పడిపోయారు. ఎన్నికలు ముగిసినవి.

ఇంకా ఇటీవల శాసనసభ సమావేశమైనది. అధ్యక్షుని ఎన్నిక జరిగినది. సభ్యులు అధ్యక్షుడు ఎన్నిక అయినందుకు అభినందిస్తూ ప్రసంగించారు.

ఒక సభ్యుడు ఉపన్యాసం ప్రారంభిస్తూ, "సోదర సోదరీ మణులారా!" అని సంబోధించాడు. (సభలో నవ్వు.)

స్పీకరు: ఆర్డర్, ఆర్డర్.

(బి. సి. కె.)

★ ఆత్మహత్య ★

కలుఉత్తమమైనవి. రచనాసంవిధానం, శిల్పం, నూత్నపదప్రయోగాదులను గూర్చి నేను చేసిన సూచనలను వారు అంగీకరించటం, నా భాగ్యంగా భావిస్తున్నాను. చివరి దశలో వారు నన్నొక సహాయ మర్థించారు. క్షమించండి.. విచారభారం వల్ల నే నెక్కువ మాట్లాడలేకపోతున్నాను. వారి కుటుంబనిధికి నేనూ నూటపదహార్లు సమర్పించుకొంటున్నాను. వారి సాహిత్యసేవకు ప్రతిఫలంగా వచ్చే సంచికను శ్రీవారి సాహిత్యసంచికగా అర్పిస్తానని ఆంధ్ర మహాజనులకు మనవిచేస్తూ ఇంటితో సెలవు తీసికొంటున్నాను...

మాధ: ఇప్పుడు వారి యింటి యజమాని, మునిసిపల్ కౌన్సిలర్ అయిన శ్రీ పున్నయ్య గారు ప్రసాదరావుగారి జీవిత విశేషాలను గురించి చెబుతారు.

పున్న: సోదర సోదరీమణులారా!... ఇక్కడ సోదరీమణులుకూడా ఉన్నారనే భావిస్తున్నాను. శ్రీ ప్రసాదరావుగారు గత సంవత్సరంనుండీ మా యింట్లోనే ఉంటున్నారు. తెలియని రోజుల్లో శ్రీవారినుండి నేను అద్దె పుచ్చుకొన్నాను. వారు గొప్ప కవులని, మంచి పండితులని తెలిసింతరువాత, అటువంటి మహానుభావులు మా యింట్లో ఉండడమే మహాభాగ్యంగా భావించాను. శ్రీ ప్రసాదరావుగారు వ్రాసిన రచనలన్నీ మా యింట్లోఉండే వ్రాశారు. నేను, నా యిల్లు ఈమాత్రమైనా శ్రీ ప్రసాదరావుగారికి ఉపయోగపడినందుకు నేను గర్విస్తున్నాను. ప్రసాదరావుగారి కుటుంబనిధికి ఐదువందల రూపాయలు ఇప్పుడే సమర్పించుకొంటున్నాను. మరి నాకు సెలవు.

మాధ: ఇంకెవరైనా మాట్లాడేవారుంటే మాట్లాడవచ్చు.

రాజా: నేను మాట్లాడతాను.

మాధ. మీ పేరేమిటన్నారూ? సభలో పరిచయం చేస్తాను.

రాజా: నేనే చెప్పుకొంటాను. మహాశయులారా!...నా పేరు రాజారావని మీ కందరకూ తెలుసు. ప్రసాదరావుగారు నాకు మిత్రుడు. అందువల్ల అందరికన్నా అతని విషయం నాకు క్షుణ్ణంగా తెలుసు. ప్రసాదరావు సాహిత్యసేవనుగురించే వీరంతా చెప్పారు. అతనెందుకు చనిపోయిందీ వీరు చెప్పలేదు. ప్రసాదరావు భయంకరమైన దారిద్ర్యం అనుభవించాడు. కూటికీ గుడ్డకూ అలమటించాడు. ఇంతటి మహాపట్నంలో అతను చేసేందుకు పాతిక రూపాయల ఉద్యోగం దొరకలేదు. డజన్ల కొద్దీ రచనలు ప్రకటించిన పత్రికలు చిల్లి కానీ ప్రతిఫలమివ్వలేదు.

ఉమా: అబద్ధం. నే నిచ్చాను

రాజా: నన్ను మాట్లాడనివ్వండి. ఇంటి యజమాని, కిరాణాకొట్టుషాహుకారు, పాలమనిషి, మందుసీసా, పిల్లలు, ఆకలి, భార్య, అతనికి ఘోరమైన అశాంతిని కలిగించాయి.

మాధ శ్రీ ప్రసాదరావుగారు చనిపోయిన రోజునే నేను వెయ్యిరూపాయలిస్తాను, రేపు రండి అని చెప్పాను

ఉమా: ఆనాడే నేను ప్రతిఫలం క్రింద రెండువందలలో రెండువందల పాతిక యిచ్చాను.

పున్న: నేను అద్దె అడిగి పదినెలలయింది. వారు నాయింట్లో ఉండడమే నాకు మహాభాగ్యం.

రాజా: ఈ మహామహులంతా, అతను బ్రతికుండగా ఏమాత్రం సాయంచేసినా, ప్రసాదరావు మనకు దక్కేవాడు. ఇప్పుడు చూడండి. మాధవయ్యగారు వెయ్యిరూపాయలకు చెక్కురాసిచ్చారు. ఈ సంపాదకులు రొఖ్ఖం యిచ్చారు. పున్నయ్యగారు కూడా డిపాజిటే చేశారు. అతను బ్రతికున్నట్లయితే, ఈ సొమ్ము అతనికి దక్కేది.

మాధ: ఊళ్లో పదివేలుదాకా చందాలు వసూలుచేస్తాను. ఆ పూచీ నాది. వారి సాహిత్యసేవకు ఎంత ఇచ్చినా చాలదు.

రాజా. అవును గదా అదృష్టవశాత్తూ అతను జీవించేవుంటేనో?

(జనంలో కలకలం)

మాధ: ఆఁ ఎమిటీ?

ఉమా: ప్రసాదరావు చనిపోలేదా?

పున్న: జీవించే ఉన్నాడా?

ప్రసా: ఆఁ జీవించే ఉన్నాను. ముసుగు వేసుకొని ఈప్రక్కనే కూచున్నాను. మీ ఉపన్యాసాలన్నీ విన్నాను.

(పెద్దగోల)

రాజా. అయ్యా ఒక్కనిమిషం ఆగండి ప్రసాదరావుగారు ఇక్కడే ఉన్నారు. వారు విషం త్రాగలేదు. చచ్చిపోనూలేదు. కానీ చనిపోయారని పత్రికలో చదివారు. సభచేశారు. కనీసం ఆ శవాన్ని ఎప్పుడు ఖననం చేశారోకూడా వీళ్లకు తెలీదు. అయితేనేం ప్రసాదరావుకు లోకాన్ని గురించి కనువిప్పయింది. ఎంతో కొంత డబ్బుకూడా లభించింది. (సభలో రణగొణ ధ్వని) ఇప్పటికే అన్యతులు ఉపన్యాసకులు పారిపోయ్యారు.

* * *

5

మీరుకూడా సుఖంగా ఇళ్ళకు జేరుకోండి

* * *

శా. ఏమండి మీటింగ్ అయిందా? ఏమయింది?

ప్రసా: నా నాటకం కామెడీ అయింది. కథానాయకుడు పరిస్థితులనుతట్టుకొంటాడు. అయితే ఆత్మహత్య అన్న పేరుమార్చేస్తాను.

రాజా: ఎంతమాత్రం వద్దు.

ప్రసా: ఎందుకని? హీరో ఆత్మహత్య చేసుకోలేదు గా?

రాజా. కానీ, చాలామంది కల్మషాత్ములను హత్యచేశాడు. నాటకానికి విధిగా ఆత్మహత్య అన్న పేరే ఉంచు.

★

దాంపత్య రహస్యములు

ఇది పటములతో 254 పుటలుగలది. వెల రూ 2/- పోష్టుఖర్చు 0-12-0. 'కామకళా రంగము' అను కొక్కోకము పటములతో వెల రు 1/4- పోష్టుఖర్చు 0-10-0 రెండు తీసినయెడల పోస్టేజి 0-14-0. D. S. మిత్రా & కో., 26 (BEAT) బీటు సౌకారు పేట P.O మద్రాసు-1.



శ్రీ వత్స వారి

వైటో డెంట్

దంతక్రిములను సంహరించేపండ్లపొడి

సమస్త చర్మవ్యాధులకు చికిత్స!
క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమం"
గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

రెండు భాగములు

ఒక్కొక్క భాగం రు. 3-8-0

ఆంధ్ర గ్రంథమాల,

మద్రాసు-1